నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
12 జనవరి
2024
పేజీలు 10
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్





# జగనన్న తోడు.. చిరు వ్యాపారులకు ఎంతో మేలు

చిరు వ్యాపారుల్లో నమ్మకం పెరిగింది

జిల్లాలో గత 4 ఏళ్లుగా సుమారు 59 వేల మంది చిరు వ్యాపారులకు వడ్డీ లేని బ్యాంకు రుణాలు అందించాం

2

వర్చువల్ విధానంలో పాల్గొన్న సీఎంతో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు




















# జగనన్న తోడు.. చిరు వ్యాపారులకు ఎంతో మేలు








**చిరు వ్యాపారుల్లో నమ్మకం పెరిగింది**

**జిల్లాలో గత 4 ఏళ్లుగా సుమారు 59 వేల మంది చిరు వ్యాపారులకు వడ్డీ లేని బ్యాంకు రుణాలు అందించాం**

**వర్చువల్ విధానంలో పాల్గొన్న ముఖ్యమంత్రితో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగనన్న తోడు పథకం చిరు వ్యాపారులకు ఎంతగానో మేలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని వారి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న తోడు 8వ విడత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి 3.95 లక్షల మంది చిరు వ్యాపారులకు కొత్తగా 418 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను, ఐదు పాయింట్ ఎనిమిది ఒకటి లక్షల మంది లబ్ధిదారులకు 13.64 కోట్ల రూపాయల వడ్డీ తిరిగి చెల్లింపు తో కలిపి మొత్తం రు.431.58 కోట్లను బటన్ నొక్కి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ విసి హాలు నుండి పాల్గొన్న వర్చువల్ విధానంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడుతో బ్యాంకుల ద్వారా అనుసంధానమై లబ్ధి పొందిన చిరు వ్యాపారుల్లో ఎంతో నమ్మకం పెరిగి మంచిగా వ్యాపారం చేసుకోవడానికి మార్గం ఏర్పడిందన్నారు. దీంతో వారు గొప్ప ఆర్థిక పురోభివృద్ధి సాధించారాన్నారు. ప్రైవేటు వాళ్ళ దగ్గర అప్పుకు పోకుండా ఈ పథకం వలన చాలా మేలు జరిగిందన్నారు. జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా సుమారు 59 వేల మంది చిరు వ్యాపారులకు 130 కోట్ల రూపాయల వడ్డీ లేని బ్యాంకు రుణాలు అందించామన్నారు. అందులో ప్రస్తుతం 8వ విడతలో 13,710 మందికి 14.50కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. అలాగే 27,913 మంది లబ్ధిదారులకు 67.95 లక్షల రూపాయలను వడ్డీ కింద బ్యాంకులకు తిరిగి చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు ఆ రుణాలను తిరిగి చెల్లించారని, ఏ ఒక్కరు కూడా డిఫాల్ట్ కింద (సరిగా చెల్లించడం లేదని) బ్యాంకుల నుండి ఎటువంటి సమాచారం లేదన్నారు. చిరు వ్యాపారులందరూ ఆర్థిక పరిపుష్టి సాధించి చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా 13710 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాల కింద 14.5 కోట్ల రూపాయల మెగా నమూనా చెక్కును, 27 913 మంది లబ్ధిదారులకు వడ్డీ తిరిగి చెల్లింపు కింద 67.94 లక్షల రూపాయల మెగా నమూనా చెక్కును జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పామర్రు శాసనసభ్యులు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, కే డి సి సి బ్యాంకు చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టీ. జమల పూర్ణమ్మ, ముడా చైర్పర్సన్ బొర్రా వెంకట కనకదుర్గ నాగ లక్ష్మీ భవాని, నగర మేయరు చిటికెన వెంకటేశ్వరమ్మ ఉపమేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్షాద్ నజరానా, డిఆర్‌డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, స్థానిక నాయకులు పేర్ని కృష్ణమూర్తి పలువురు మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు మండల పర్యటనలో భాగంగా మంగినపూడి గ్రామానికి చెందిన గోవాడవీర రాఘవులుఇల్లు ఇటీవల అగ్నికి ఆహుతి అయిన విషయం విధితమే. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ దృష్టికి గ్రామస్తులు టిడిపి నాయకులు తెలియజేశారు. వెంటనే స్పందించిన బండిరామకృష్ణ గోవాడ వీరరాఘవులు దంపతులకు (5000 రూపాయలు నగదును) తక్షణం అందించి గ్రామస్తులు కూడా స్పందించి తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపినాయకులు మెండు భానుమూర్తి, గోవింద్ నాగేశ్వరరావు, గళ్ళ తిమోతి, గడ్డంరాజు, వంపుగడవల చౌదరి,మోకారవి జనసేన టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హోరహోరీగా సాగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు

**కబడ్డీ విజేత చిన్నాపురం -1 సచివాలయం**

**వాలీబాల్ విజేత తాళ్లపాలెం -2 సచివాలయం జట్టు**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గుండుపాలెం పంచాయతీ లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు హోరహోరీగా జరుగుతున్నాయి. ఉదయం జరిగిన కబడ్డీ ఫైనల్ పోటీలో చిన్నాపురం -1 జట్టు తాళ్లపాలెం -1 సచివాలయం జట్టు పై విజయం సాధించి విజేతగా నిలిచి నియోజకవర్గం స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించింది. అనంతరం నిర్వహించిన వాలీబాల్ పోటీలు సైతం అధ్యంతం హోరహోరీగా జరిగాయి. నాకౌట్ విధానంలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన తాళ్లపాలెం -1, తాళ్లపాలెం -2 సచివాలయం జట్లు ఫైనల్ లోకి ప్రవేశించ్చాయి. హోరహోరీగా జరిగిన ఫైనల్ పోటీలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తాళ్లపాలెం -2 సచివాలయం జట్టు తాళ్లపాలెం -1 సచివాలయం జట్టు పై 30-26 స్కోరు తేడాతో అద్భుత విజయం సాధించింది. వాలీబాల్ విజేతగా నిలిచిన తాళ్లపాలెం -2 సచివాలయం జట్టుకు అరిసేపల్లి పంచాయతీ కార్యదర్శి సుకుమార్ రూ. 1116/- బహుకరించి చక్కని ఆట తీరు ప్రదర్శించిన ఇరు జట్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** బీసీలకు రావాల్సిన అనేక సంక్షేమ పథకాలను రద్దుచేసి, బీసీలను మోసం చేసిన ఘనత బీసీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్ విమర్శించారు. గురువారం టిడిపి నాయకులు కేసినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాయిరాం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి, నలుగురు దుష్ట శక్తులకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి రామకృష్ణారెడ్డి వైవి సుబ్బారెడ్డి లాంటి వారికి అప్పజెప్పి, రాష్ట్రంలో అనేక రకాలైనటువంటి సహజ వనరులను, మైనింగ్ ని ఇసుకని దోపిడీ చేసి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి తరలించే బాధ్యతను వారికి అప్పజెప్పారని ఆయన విమర్శించారు.బీసీ యువతకు ఉన్నత విద్యను దూరం చేసిన ఘనత విదేశీ విద్య అవకాశాలు లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే ఆయన అన్నారు.

వైఎస్ఆర్సిపిలో బీసీలకు రాజకీయ భవిష్యత్తు లేదనవటానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని, కొలుసు పార్థసారథి అలాగే కర్నూలు ఎంపీ సంజీవరెడ్డి రాజీనామా చేసి, బయటికి రావడం చూస్తుంటే, వైసిపిబీసీలకు ఇచ్చే ప్రాధాన్యత ఏంటో అర్థమవు తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో బీసీలకు ప్రాధాన్యతరించి కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు ఇంకా అనేకమందికి ఉన్నత పదవులు అప్పజెప్పి, స్వేచ్ఛనిచ్చి పరిపాలన చేసిన ఘనత చంద్రబాబునాయుడుదని మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి జిల్లాకు బీసీలకు సంబంధించిన 13 బీసీ భవనాలు, 118 కమ్యూనిటీ హాళ్లు శంకుస్థాపన చేసి, నిధులు కేటాయిస్తే, జగన్మోహన్ రెడ్డి వాటిని శిథిలావస్థకు చేర్చాడని ఆయన విమర్శించారు. ఏపీఐఐ, ఆర్టీసీ, టీటీడీ లాంటి ఆర్థికంగా బలమైనటువంటి వాటిలో తెలుగుదేశం సమయంలో చైర్మన్లుగా, డైరెక్టర్‌గా నియమించిన ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఈ రకంగా బీసీలకు ఉన్నత పదవులు ఇవ్వగలరా అని, రిక్షా ధరల పెంచి, కూరగాయ రేట్లు అనిపించి,పెట్రోల్ డీజిల్ ధరలను అదుపు చేయకుండా ప్రజలపై భారాల మీద భారాలను మోపుతూ, బీసీలను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు.

బీసీ అత్యధికంగా ఉపాధి కోసం వృత్తి నిర్వహించేటటువంటి ఆశ వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, వాలంటీర్లను వాళ్ళ సమస్యలను పట్టించుకోకుండా, వాళ్ళ వేతనాల గురించి ఆలోచించకుండా, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నవారిని అణిచివేసేటట్లు పద్ధతులు వ్యవహరిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే, ఉపాధి అవకాశాలు రావాలంటే,యువతకు భవిష్యత్తు ఉండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలి అని, అందుకోసమే 175కు 160 స్థానాల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించే బాధ్యత బీసీలుగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వై నాట్ 160 అని నినాదంతో బీసీలందరి ఏకంగా కావాలని చంద్రబాబుని బలపరిచి తెలుగుదేశం అధికారంలోకి తీసుకువచ్చే వరకు పలుపెరగకుండా పనిచేయాలని అన్నారు.



## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

గన్నవరం (ఉంగుటూరు), జనవరి 11, మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండల స్థాయిలో గురువారం ఉదయం ఉంగుటూరు,తేలప్రోలు గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, మహిళా కబడ్డీ ఆటల పోటీలు ఫైనల్ ఆటలు పూర్తి అయినవి. వాలీబాల్ విన్నర్ గా నందమూరు గ్రామము వారు మహిళా కబడ్డీ విన్నర్ గా లంకపల్లి గ్రామాల వారు గెలుపొందారు. ఇప్పటికి మండల స్థాయిలో కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్ ఆటల పోటీలు పూర్తి అయినాయి అని యం.పి.డి.ఓ. జి.ఎస్.వి.శేషగిరి రావు తెలిపినారు. విన్నర్ అయిన వారు ఈ నెల 24 నుండి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించబడు ఆడుదాం ఆంధ్రా పోటిలలో పాల్గొనెదరు.

## నేడు శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



**పెడన, మేజర్ న్యూస్ :** గ్రామ దేవత పెడన పట్టణ ప్రజల ఇలవేలుపు కొలిచే వారికి కొంగు బంగారు దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఇటీవల ముగిసిన నేపథ్యంలో అమ్మవారి ఆలయం వద్ద నేడు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు, వంశపారంపర్య ఆసాధులు దాసు లీలా ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసిన నేపథ్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం సుమారు 18 నుండి 20 వేల మందికి అన్న ప్రసాదాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు మహిళలు వృద్ధులు పిల్లలు ప్రతి ఒక్కరు ఈ అన్న దాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందగలరని

# పూర్వ విద్యార్థుల సేవాభావం అభినందనీయం



పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చల్లపల్లిలో రక్తదాన శిబిరం

**చల్లపల్లి- మేజర్ న్యూస్ :** పూర్వవిద్యార్థుల సంఘం సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. చల్లపల్లి ఎస్సార్ వైవీసీ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్, చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రం సహకారంతో గురువారం రక్తదాన శిబిరం జరిగింది. చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్. తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా ఛైర్మన్ డాక్టర్ టిఎస్ఎస్.బాలజీ, సెక్రటరీ భవిరి శంకరనాథ్ లు శిబిరాన్ని సందర్శించి పర్యవేక్షించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలను అభినందిం చారు. పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పూర్వవిద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు టి.సాంబశివరావు, అధ్యక్షులు గోవిందరాజుల అశ్వినీకుమార్, కార్యదర్శి బీడీఆర్.ప్రసాద్, ప్రతినిధులు అడ్డాడ ప్రసాద్ బాబు, ఉప్పల నాంచారయ్య, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఎం. డివికె.జిలానీ, పెనుమూడి శ్రీనివాసరావు, జన్ను నాంచారయ్య, వాసిరెడ్డి రాకేష్, చేతన్, పోతురాజు, మణికాంత్, సుభాషిణి, యర్రంశెట్టి లెనిన్, పెనుమాక రోహిత్, మోపిదేవి ఐఆర్సీఎస్ ఛైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, నారంశెట్టి వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ రాజులపాటి తాండవకృష్ణ, బీఎస్ఎన్ఎల్.నరసింహారావు, ఆకురాతి హరిప్రసాద్, కొక్కిలిగడ్డ నవీన్ కుమార్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. మచిలీపట్నం డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ కె.వి.శివప్రసాద్ సిబ్బందితో కలిసి వచ్చి రక్తదాతల నుంచి 31 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** మండలం లోని అంబారుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబారుపేటలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా నందిగామ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ మాట్లాడుతూ నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో అధికార పార్టీ నాయకులు అక్రమంగా రాత్రులు ఇసుక రవాణా చేస్తున్నారని, ప్రతిరోజు రోజుకు 30 ట్రాక్టర్ ట్రిప్పులు బయటకు తొలుతున్నారని పేర్కొన్నారు.ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్, అధికారులకు గ్రామస్తులు విన్నవించుకున్న అధికారులు స్పందించట్లేదని వీరాస్వామి ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు అంబర్పేటలో జరుగుతున్న అక్రమంగా ఇసుక రావాలని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నామలేశ్వరవు, మాజీ నందిగామ ఎంపీపీ మన్నెం కళావతి, అబారుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఐలపోగు ప్రశాంత్, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్చార్జి మంచాల మాధవ, సీనియర్ తెలుగుదేశం పార్టీ ఎస్.సి సెల్ నాయకులు యూనిట్ ఇంచార్జి వేల్పుల బిక్షాలు,గ్రామ పార్టీ నాయకులు కస్తాల శ్రీనివాసరావు, ఐలపోగుబాబు, ప్రభుదాసు,, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 19న అంబేద్కర్ స్మృతి వనం.



**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 11, మేజర్ న్యూస్ :** విజయవాడ స్వరాజ్ మైదానంలో సుమారు 400 కోట్లు వెచ్చించిన ఆకాశమంత అంబేద్కర్ విగ్రహం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రారంభించేదరు. దరిమిలా ఉంగుటూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలో పరిధిలో గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, నాయకులు ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళలర్పించారు. గురువారం పొట్టి పాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షులు వి. సరోజిని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భారత దేశ రాజ్యాంగం నిర్మాణంలో చేసిన కృషి చిరస్మయం అని ఎంపిడివో జి.ఎస్.వి శేషగిరరావు పేర్కొన్నారు.



## చెక్ పోస్ట్‌లో ఏసీపీ జనార్దన్ నాయుడు ఆకస్మిక తనిఖీ

**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** మండలంలోని జొన్నలగడ్డ చెక్పోస్ట్ నులో ఏసిపి జనార్దన్ నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు.వాహనాల తనిఖీలు చేపట్టిన ఏసిపి అక్రమంగా తెలంగాణ నుండి మద్యం ఏపీకి తరలించిన ఎటువంటి పత్రాలు లేకుండా నగదు తరలించిన కఠిన చర్యలు తప్పవు అని ఏసీపీ తెలిపారు తెలిపారు.ఏపీలో జనరల్ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలు కఠినంగా తీసుకోవాలని ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ లో ఉన్న సిబ్బందికి ఏసిపి జనార్దన్ నాయుడు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎన్నారైల వితరణ అభినందనీయం: వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన టీడీపీ కార్యకర్త మెండెంపూడి కిరణ్ కుటుంబానికి ఎన్నారైలు వెన్నుదన్నుగా నిలిచి అతని కుమార్తె చదువులకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. టీడీపీ ఎన్నారైల తరుపున రూ. 9.38లక్షలును ఎన్నారైలు అడుసుమిల్లి కృష్ణప్రియ, గుత్తా గంగాధర్ లతో కలిసి వెనిగండ్ల రాము బాధిత కుటుంబానికి నగదు చెక్కును అందజేశారు. కిరణ్ కుమార్తె చదువులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వచ్చిన ఎన్నారైలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లింగం ప్రసాద్, కొల్లి సుధాకర్, అందుగుల ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## జూద క్రీడలకు అనుమతి లేదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలో జూద క్రీడలకు ఏ విధమైన అనుమతులు లేవని డి.ఎస్.పి మురళీధర్ అన్నారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాల సందర్భంగా ఏ విధమైన పేకాట, గుండు ఆట, కోడి పందాల తరహా చిత్తులాట, పేకాట వంటి జూద క్రీడలు నిర్వహించిన, ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో జూద క్రీడలు నిర్వహించే వారిపై తగు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, అవనిగడ్డ, నాగాయలంక ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**వత్సవాయి జనవరి 11 మేజర్ న్యూస్ :** మండలంలో కాకరవాయి గ్రామంలో వద్ద మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మీటర్‌కు అంటుకున్న మంటలు చెలరేగాయి. తృటిలో తప్పిన పెను ప్రమాదం, భారీ ఆస్తి నష్టం జరగకుండా స్థానికులు కాపాడారు అని ప్రజలు అనుకుంటున్నారు. అక్కడ ఉన్న గ్రామస్తులు షట్టర్ ను తీసి మంటను అదుపు చేసారు అని తెలియజేసారు. కాలి పోయినా విద్యుత్ మీటర్, వైర్లు తప్ప ఎలాంటి ఆస్థి నష్టం జరగలేదు అని స్థానికులు తెలిపారు. మిల్లు లీజు దారునికి సమాచారం కోసం ఫోన్ ద్వారా సంప్రదించగా అతను స్పందించలేదని స్థానికులు చెపుతున్నారు.

## బహిరంగ వేలం



**వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏళ్ళ తరబడి ఉన్న వేపచెట్లను ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు, ఫోర్ వే ట్రాక్‌కు అడ్డం వస్తుందని 5 వేప చెట్లను నరకడం జరిగింది అని తెలియజేసారు. ఈ కలప పాఠశాలలో ఉండటం వల్ల జిల్లా పరిషత్ సారవతో తల్లిదండ్రులు కమిటీ తీర్మానంతో ఆ కలపను బహిరంగ వేలం వేయాలని తీర్మానించడం జరిగింది అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నరికిన ఆ చెట్ల కలపను అధికారుల సూచనలు మేరకు 17.01.2024 మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం జరుగుతుంది అని తెలిపారు. ఈ వేలం పాటలో 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పాట పాడుకోవచ్చు అని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు.

## కేశినేని నాని వ్యాఖ్యలపై ఖండన



**కంచికచర్ల జనవరి 11 మేజర్ న్యూస్ :** విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబు మీద యువ నాయకుడు లోకేష్ మీద చేసిన వ్యాఖ్యలను గురువారం తీవ్రంగా ఖండించారు. వ్యక్తుల కన్నా వ్యవస్థలు ముఖ్యం అన్న సంగతి నాని తెలుసుకోవాలన్నారు. నీళ్లలో ఉన్నంత వరకే మొసలి బలం పార్టీలో ఉన్నంత వరకే నాయకులకి విలువ అని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ నాయకుల పార్టీ కాదు అన్నారు రెండు సార్లు ఎంపీ అవ్వడానికి కారణం గ్రామాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తల కష్టం మాత్రమే అని పేర్కొన్నారు. రతన్ టాటా స్థాయి అని చెప్పుకునే మీరు ఇవాళ 16 నెలలు జైలులో గడిపిన ఒక ఆర్థిక నేరగాడి పంచన చేరి మీరు మాట్లాడిన మాటలు మీ అహంకార పూరిత వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ ని అనే ముందు 2014 కి ముందు మీ స్థాయి ఏంటి అనేది ఆలోచించు కోవాలని గుర్తు చేశారు. మీకు ఇష్టం అయితే జగన్ భజన చేసుకోండి కానీ మా నాయకులని విమర్శిస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల లోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీలకు నిలువుటద్దం లాల్ బహదూర్ శాస్త్రి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మంచి కంటే చెడు ఎక్కువగా ప్రచారం పొందుతున్న వర్తమానంలో నేటి తరం మరచిన లాల్ బహదూర్ శాస్త్రి గురించి ఆయన పోరాట పటిమ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. భారత రత్న అవార్డు గ్రహీత, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశంలో ఆహార కొరతను అధిగమించి దేశాన్ని సస్యశ్యామలం చేయాలని పంజాబ్, హరియానా, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలో ఆహార ఉత్పత్తిని పెంచి భారతదేశాన్ని వ్యవసాయ రంగంలో స్వయంగా నడిపించిన లాల్ బహదూర్ శాస్త్రి దూరదృష్టి ఎంతో గొప్పదని అన్నారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ఆయన ఆలోచనలకు దర్పణం అంటారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, మాజీ జడ్పటి.సి సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, మండలి రాంమోహన్‌రావు, న్యాయవాది కర్రా సుధాకర్, బచ్చు రఘునాథ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకే ఎడ్ల పోటీలు : ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ, మేజర్ న్యూస్:** పశు పోషకుల ఆదరణకుతోడు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే ఎడ్ల జాతీయ స్థాయి బండలాగుడు పోటీలను ఏటా సంక్రాంతి రోజుల్లో నిర్వహిస్తున్నట్టు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవేంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. కొడాలి కన్వెన్షన్ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 11 నుంచి 15వరకు ఏర్పాటు చేసిన ఎడ్ల బండ లాగుడు పోటీలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి తెలుగువారి లోగిళ్లలో ఆనందంగా జరుపుకునే తెలుగువారి సాంప్రదాయ అతిపెద్ద పండుగ అన్నారు. ముగ్గుల పోటీలు, గాలిపటాలు, ఎడ్ల పోటీలు, కోడి పందాలు ఈ పండుగ సాంప్రదాయ క్రీడలుగా చెప్పారు. పోటీలను ప్రారంభించిన అనంతరం రైతులకు ఎమ్మెల్యే నాని జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్, గొర్ల శ్రీను, ఎంపీపీ గద్దె పుష్పరాణి, పాలేటి చంటి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## కేశినేని నాని వెన్నుపోటు దారుడు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** కేశినేని నాని టిడీపికి వెన్నుపోటు దారుడని మండల టీడీపీ నాయకులు అన్నారు. రెడ్డిగూడెం టీడీపీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అనుచిత మైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. కేశినేని నాని కోసం పార్టీ రెండు సార్లు పార్లమెంటు సీటు కేటాయించి పార్లమెంటుకు పంపిందని కాని కేశినేని నాని చంద్రబాబునాయుడుపై తప్పుడు మాటాలు మాట్లాడటం తప్పని అన్నారు. వేరే పార్టీలోకి వెళ్లేందుకు కేశినేని నాని ప్రణాళిక సిద్దం చేసుకొని టీడీపీ పార్టీని దెబ్బతియటానికే సిద్దపడి గొడవ చేసి బయటకు వెళ్లడం సిగ్గు చేటు అని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జానాలపాటి వేణు గోపాలరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చాట్లా చందా, రాయుడు వెంకటేశ్వరరావు, పోతురాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఛాన్స్‌తో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళింది



**గన్నవరం, జనవరి 11, మేజర్ న్యూస్ :** ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్రాన్ని అంధకారంలో పెట్టిందని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి రంగం నిర్వీర్యం అయిపోయిందని, సాగునీటి ప్రాజెక్టుల గురించి పట్టించుకునే నాధుడు కరువయ్యాడని విమర్శల వర్షం కురిపించారు. ఎన్నడు లేనివిధంగా ఈ ఏడాది కృష్ణా డెల్టాలో కూడా సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవటంతో యువత ఉపాధి అవకాశాల కోసం వలస వెళ్లి పోతున్నారని, ఈ విధంగా మేధోసంపత్తి అంతా విదేశాలకు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతుందన్నారు. ప్రభుత్వ వైధింపులు కారణంగా ఎన్నో కంపెనీలు రాష్ట్ర నుంచి పారిపోయాయని పారిశ్రామిక రంగం కుంటు పడిందని ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న సభలకు జనం పోటెత్తుతుండటంతో తినడంతో వైసీపీ నేతలు దిక్కుతోచనిస్థితిలో పడ్డారని అన్నారు. వైసీపీ అభ్యర్థులను మార్చినంత మాత్రాన వైసిపి గెలుపు రాదని, ప్రజలు జగన్ మార్చాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మన జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ అని ఆయన హామీ ఇచ్చారు.

# బరితెగిస్తున్న కోడి పందాల బరుల రాయుళ్లు



**పెట్రోల్ బంక్ జనవాసాల మధ్యలో బరులు**

**సంక్రాంతి సంబరాల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు**

**చోద్యం చూస్తున్న పోలీస్, రెవిన్యూ యంత్రాంగం**

**జగ్గయ్యపేట డిసెంబర్ 12 మేజర్‌న్యూస్ :** మండలంలో సంక్రాంతి పండుగ ముసుగులో కొంతమంది అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు బరితెగిస్తున్నారు. వత్సవాయి మండలం ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలకు సరిహద్దు ప్రాంతం కావడంతో తెలంగాణ నుండి కోడి పందాలు నిర్వహించేందుక పందెం రాయుళ్లు ఈ ప్రాంతానికి రావడంతో వీరి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా ఉంటుంది. గతంలో చిట్యాల గ్రామంలో నిర్వహించిన కోడిపందాల లో జరిగిన సంఘటన వలన కొందరు వ్యక్తుల ప్రాణాలకు ముప్పు తప్పింది. అదే క్రమంలో ఈ సంవత్సరం నిర్వహించే కోడిపందాల బరులు వలన ఎటువంటి ప్రమాదాలు జరుకుతాయే అని ఈ ప్రాంత వాసులు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో ఒక పెట్రోల్ బంకు పక్కనే జనం నివాసాల మద్యలో బరులు ఏర్పరచడం గమనార్హం. ఈ కోడిపందాల బరులు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాక ఈ బరులు స్థానిక పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉండడంతో పందెం రాయుళ్లకు పోలీస్ అధికారులతో ఉన్న సంబంధాలు ఏ విధంగా ఉన్నాయో ఉన్నతాధికారులే అర్థం చేసుకోవాలని ప్రజలు అంటున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడి చేసే కన్నా ముందుగానే ముందస్తు చర్యలు చేపడితే అన్ని విధాలా మంచిదని గ్రామస్తులు అంటున్నారు కనుక ఇప్పటికైనా పోలీస్ రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బరువులు నిర్వహణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.





## ఎస్వీఎల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి పర్వదినానికి మరో 3 రోజుల వ్యవధి ఉన్నప్పటికి ముందుగానే సంక్రాంతి సంబరాలు విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించగా ఈ సంక్రాంతి సంబరాలకు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఎద్దుల బండిపై ఊరేగింపుగా తీన్‌మార్ డప్పులతో, సాంప్రదాయ దుస్తులతో విచ్చేసి ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు వేసి కోడి పందాలు, గాలి పటాలు ఎగరేసారు. మహిళలు పెద్ద ఎత్తున పాలపొంగళ్ళు, పిండి వంటలు తయారు చేసారు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కల్చరల్ ప్రోగామ్‌ను ఏర్పాటు చేయగా పలువురు గోదాదేవి అమ్మవారి వేషధారణలో దర్శనం ఇవ్వగా సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగ అని చెప్పి సంక్రాంతి విశిష్ఠతను సింహాద్రి వివరించారు.అనంతరం బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.వి నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గోని సాంప్రదాయ దుస్తులలో ఆట పాటలతో అంబరాన్ని అంటేలా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.



## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి అయోధ్య రాముని స్పర్శ అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. అవనిగడ్డ 3 వ వార్డులోని కోదండ రామాలయం కేంద్రంగా చేసుకుని గురువారం జిల్లా విశ్వ హిందు పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అయిన బూరగడ్డ శ్రీనాథ్, పల్నాటి వెంకట స్వామి నాయుడు పిలుపు మేరకు అయోధ్య సీతారామచంద్రుల స్పర్శ అక్షింతలు, ప్రతిమ పత్రాలు, ధర్మాచార్య సంపర్గ్ విశ్వ హిందు పరిషత్ పిటివి మండల ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ ఆద్వర్యంలో 2 వ వార్డులో తీన్‌మార్ డప్పులు, మంగళవాయిద్యాలతో ప్రతి ఇంటికి వెళ్ళి అక్షింతలను వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విశ్వ హిందు పరిషత్ లింగం బసవ శంకరరావు, టిటిడి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు, విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు కమ్మిలి సుబ్రహ్మణేశ్వరరావు, ఆ ప్రాంత భక్త బృందం, గుగ్గులోతు కిరణ్ నాయక్, దివ్యేంద్ర, మహేంద్ర, భూక్య కీర్తి శ్రీ, మేగావత్తు విజయ కుమార్, విశ్వనాధుని హర్ష, కుమార స్వామి, బాలకోటయ్య, బాలాజీ, మురళీ, రాజమోహన్‌లతో పాటు పెద్ద ఎత్తున రామ భక్తులు రామనామం చేస్తూ అక్షింతలు పంపిణీ చేశారు.

# ఓటర్ల క్లైంలను త్వరితగతిన పరిష్కరించాలి



## గన్నవరం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

**గన్నవరం, జనవరి 11, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు గురువారం గన్నవరం తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఎ.యస్.ఆర్ గోపాలరెడ్డి అద్యక్షతన నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎ.యస్.ఆర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన ఓటర్ల జాబితా సవరణ తరువాత ఈరోజు కు నియోజకవర్గం మొత్తంమీద 2,77,132 మంది ఓటర్లు ఉన్నారని, గత అక్టోబర్ లో ప్రచురించిన తుది జాబితా మీద ప్రస్తుతం 12,976 మంది అదనంగా ఓటర్లుగా నమోదు అయ్యారని ఇంకా 3,560 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఇప్పటి వరకు ఈ ప్రత్యేక రివిజన్ లో నియోజకవర్గ వ్యాప్తంగా చేర్పులకు సంబంధించిన ఫారం-6 ధరఖాస్తులు 23,818 రాగా,19,025 ధరఖాస్తులు ఆమోదంపొందటం జరిగిందని తొలగింపులకు సంబందించి ఫారం-7 ధరఖాస్తులు 10,046 రాగా 9,403 ధరఖాస్తులు ఆమోదించడం జరిగిందని పేరు మార్పులు ఇతర సవరణలకు సంబంధించి ఫారం-8 ద్వారా 17,663 ధరఖాస్తులు రాగా 16,543 ధరఖాస్తులు ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ప్రత్యేక సవరణలకు సంబంధించిన గడువు జనవరి 12తో ముగుస్తుందని జనవరి 22 కల్లా క్లైంలు అన్ని పరిష్కరించి తుదిజాబితా ప్రకటిస్తామని తెలియజేశారు. టి.డి.పి నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. ఈ సవరణలో నియోజకవర్గంలో 1,400 ఓటర్లు దాటిన పోలింగ్ బూత్ లు 9 గుర్తించటం జరిగిందని, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శి సూత్రాల ప్రకారం ఈ 9 బూత్ లలో అదనం గా 9 పోలింగ్ స్టేషన్ లు ఎర్పాటు చేయాలని 306 పోలింగ్ బూత్ లలో ఇంకా పెండింగ్ లో ఉన్న 3,520 ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి జనవరి 22 న ప్రచురించే తుది జాబితాలో అయినా అన్నిరకాల మార్పులు చేసి పారదర్శకంగా ఓటర్ల జాబితాను ముద్రించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.చంద్రలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నాదెండ్ల మోహన్, కళ్ళం వెంకటేశ్వరరావు, బొగ్గరపు శ్రీనివాసులు, వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సిబార్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో గల సిబార్ దంత వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) మెంబర్ డా౹౹ పి. రేవతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల డీన్ డా౹౹ ఎల్. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరిని ఆహ్వానిం చారు. దంత వైద్యులుగా ఎదగడం కోసం సిబార్ దంత వైద్య కళాశాలను ఎంచుకొన్నందుకు నూతన విద్యార్థులం దరికి కళాశాల డీన్ డా ఎల్. కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. తమ కళాశాల లో అత్యుత్తమ దంత వైద్యులుగా ఎదుగు టకు దోహదపడు ఎన్నో అంశాల గురించి ఆయన ప్రస్తావించారు. విద్యార్థులందరు భవిష్యత్తులో అత్యుత్తమ ప్రతిభను కనబ రచగలరని ఆశించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి డా౹౹ పి. రేవతి మాట్లాడుతూ తమ దంత వైద్య విద్యను అభ్యసిం చుటకై సిబార్ కళాశాలను ఎంచుకున్నందుకు అభినందించారు. విద్యార్థులందరు సహృద్భావం తో, స్నేహంతో మెలగి ర్యాగింగ్ వంటి అనైతిక కార్యాలు లేకుండా కష్టపడి చదివి కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మిష్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్, లక్కీ ఫ్రెషర్ గా గెలుపొందిన విద్యార్థులను అభినందించి వారికి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం నూతన విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ డా?టి. కృష్ణ మోహన్, ప్రిన్సిపాల్ డా? బి. వెంకట్ రమణారెడ్డి, వైస్ డీన్ డా౹౹మన్న ప్రకాష్, మరో వైస్ డీన్ డా౹౹ బొల్లా నగేష్ మరియు ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులందరు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పేర్కొన్నారు గురువారం పెదకాకానిలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సమ్మె శిబిరం 31వ రోజు అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన వై నేతాజీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తాం అని చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత వారి సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టటం సరైనది కాదని అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని గ్రాట్యుటి అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని వర్కర్లతో సమానంగా వేతనాలు ప్రమోషన్లు ఇవ్వాలని హెల్పర్ల ప్రమోష నులకు వైయో పరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి అని రాజకీయ జోక్యం నివారించాలని ఎఫ్. ఆర్. ఎస్ రద్దు చేయాలని అన్ని యాప్లను కలిపి ఒకే యాప్ గా మార్చాలని సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీమా అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు 2017 నుండి ఇవ్వవలసిన టి ఏ బిల్లులు ఇతర పెండింగ్ బకాయిలు చెల్లించాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని సం క్షేమ పథకాలు అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని అంగన్వా డీల వై ఎస్మా ప్రయోగించడం సరైనది కాదని ఎస్మా చట్టం అంగన్వాడీలకు వర్తించదని ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయ కులు మల్లికార్జున రావు మాట్లాడి సం ఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే రాజ్యలక్ష్మి కనకవల్లి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న తోడు పథకం నిధులు విడుదల



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జగనన్న తోడు పథకం 8 వ విడత క్రింద జిల్లాలో 46, 017 మంది చిరు వ్యాపారులు మరియు సంప్రదాయ వృత్తిదారులకు ఋణాలు మరియు వడ్డీ జమ క్రింద రూ. 18,25,00,836/- లను లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న తోడు 8 వ విడత రుణ మంజూరు మరియు వడ్డీ రాయితీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్‌లో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనా రాయణ, కృష్ణ బలిజ, పూసల సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణి కంఠ, విభిన్న ప్రతిభావం తుల, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. అనంతరం నమూనా చెక్కు రూ. 18,25,00,836/- లను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు 8వ విడతలో 46017 మంది చిరు వ్యాపారులు మరి యు సంప్రదాయ వృత్తిదారులకు ఋణాలు మరి యు వడ్డీ జమ క్రింద రూ. 18,25,00,836 లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ చేయ టం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క చిరు వ్యాపారికి జగనన్న తోడు పథకం ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించటం జరుగుతుందన్నారు. 8 వ విడత జగనన్న తోడు పథకం ద్వారా 16,547 మంది సభ్యులలో 12,333 మందికి రెన్యువల్ ఋణాలు ,4,214 మందికి నూతన ఋణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం క్రింద ప్రారంభం నుండి 8 వ విడత వరకు 73,477 మంది సభ్యులకు 145.40 కోట్ల రూపాయలను 1,42,771 మందికి ఋణాలు రెన్యువల్ తో కలిపి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జగన్న తోడు పథకంలో వడ్డీ రాయితీ క్రింద ప్రారంభం నుండి ఇప్పటి వరకు 69,263 మంది సభ్యులకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి వడ్డీలేని రుణాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, ఎల్.డి.యం మహిపాల్ రెడ్డి, జగనన్న తోడు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బంగారపు గొలుసు అపహరించిన వ్యక్తి అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనంపై భర్తతో కలిసి వెళుతున్న మహిళ మెడలో బంగారపు నల్లపూసల గొలుసు అపహరించిన శీలం శ్రీనివాసరావు అనే వ్యక్తిని గురువారం నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దకాకాని మండలం కొప్పురావూరు గ్రామానికి చెందిన ఇతను చెడు వ్యసనాలకు బానిసై జులాయిగా తిరుగుతుంటాడు. ఈనెల 5న పొత్తూరు జాతీయ రహదారిపై మహిళ మెడలో గొలుసు అపహరించుకొని సిబిజెడ్ బైక్ పై వేగంగా పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసినట్లు సిఐ రాంబాబు తెలిపారు. కేసులో ప్రతిభ చూపిన ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, పీసీ జాన్ సైదా, మస్తాన్ వలీ లను అధికారులు అభినందించారు.

# అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టీడీపీ మద్దతు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరిలో అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టీడీపీ మద్దతు తెలిపింది. మంగళగిరి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరసన శిబిరాన్ని టీడీపీ నాయకులు గురువారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో వైసీపీ మీనమేషాలు లెక్కపెడుతోందని మండిపడ్డారు. జగన్ ఎన్నికల సమయంలో లబ్ది కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఎన్నికల హామీను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ఎప్పుడు బయటకు రాని అంగన్వాడీలను వైసీపీ బయటకు వచ్చేలా చేసిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజల సొమ్మును దోచుకుంటూ జేబులు నింపుకొంటున్నారని విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి పరిపాలన చేతకదాని ఆరోపించారు. మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి మాట్లాడుతూ ప్రజాస్వామిక పద్ధతిలో తమ నిజమైన డిమాండ్‌ల కోసం అంగన్వాడీలు ఆందోళన బాట పట్టగా రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల ప్రతీకార ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. వైసీపీ నాయకుల దోపిడీని ఆపితే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించవచ్చునన్నారు. ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతుల్లో అసంతృప్తి వచ్చిందన్నారు. అంగన్వాడీలు, మున్సిపల్, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సహకరించకుండా ఐదేళ్లు పాలన చేశారా అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు టీడీపీ అండగా ఉంటుందని చెప్పారు. ఒక్కసారి మోసపోవడం సహజం, రెండోసారి మోసపోకుండా వైసీపీకు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించి అంగన్వాడీల సమస్యలను టీడీపీ ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, అన్నం నాగబాబు, విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైన బాలుడి ఆచూకీ లభ్యం



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: నీటిలో మునిగి గల్లంతైన బాలుడి ఆచూకీ లభ్యమైందని తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటూరు పట్టణానికి చెందిన కౌలూరి నాని(18)అనే బాలుడు రూరల్ మండలం సంగం జాగర్లమూడి వద్ద కాలువలో ఈతకు వెళ్లి గల్లంతవగా గురువారం ఎస్డిఆర్ఎఫ్ బృందం బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా గుర్తించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# ముఠా కూలీలు ఆగ్రహం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు మిర్చి యార్డులో ముఠా కూలీలు ఆగ్రహంతో రగిలిపోయారు. ప్రధాన ద్వారం వద్ద మిర్చి యార్డు చైర్మన్ వున్న ఫ్లెక్సీలు తొలగించారు. కొంతకాలంగా యార్డులో మచ్చుకాయల విషయంపై పాలకవర్గానికి, ముఠా కూలీలకు మధ్య వివాదం జరుగుతుంది. తమకు రైతులు ఇష్ట పూర్తిగా పెడుతున్న మచ్చుకాయలను పాలకవర్గం తమ చేతిలో నుండి బలవంతంగా తీసుకుంటున్నారని గురువారం కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిర్చి యార్డు ఏర్పడినాటి నుంచి ఆనవాయితీగా వస్తున్న మచ్చుకాయల వ్యవహారం చిలికి చిలికి గాలి వానగా మారకముందే... అధికారులు, నేతలు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కూలీలు కోరుతున్నారు. కూలీల ఆగ్రహం విషయం తెలిసిన వెంటనే నల్లపాడు పోలీసులు యార్డు వద్దకు వచ్చి పరిస్థితిని అదుపు చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరమునకు అపూర్వ స్పందన



దుగ్గిరాల, మేజర్ న్యూస్ ..దుగ్గిరాల జంపాల కళ్యాణమండపంలో దోస్త్. వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరమునకు గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించింది .సిసిఎల్ సహకారంతో తాడేపల్లి మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత సలహాలను అందజేశారు కుమార్ పంప్స్ అధినేత. కొత్త సుబ్రహ్మణ్యం సిసిఎల్ జనరల్ మేనేజర్ బలరాం ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ. పాల్గొన. గా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తదుపరి శిబిరంలో సాధారణ ఆరోగ్య స్థితి ,మధుమేహం బిపి ,ఈసిజి క్యాన్సర్ ,మహిళలకు. రొమ్ము క్యాన్సర్ పరీక్షలు ,గుండె వ్యాధి పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలను అందజేశారు. ఉచిత వైద్య శిబిరంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు. వెనిగిళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , గూడూరు వెంకటరావు, కేశంనేని శ్రీ అనిత జంపాల కుసుమకుమారి, కే .గిరిధర్,వల్లూరు నరసింహారావు నిమ్మగడ్డ వెంకటరమణ, పసుపులేటి శ్రీనివాసరావు కే.రవీంద్ర. గద్దే వాసు,వైద్యులు ధర్మతేజ ,శ్రీ దివ్య ,కిరణ్ కుమార్, శివకోటేష్ ఉదయ్ కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొనగా సుమారు 300 మంది పైబడి పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సలహాలను అందజేశారు.

## పిట్స్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు .ముందుగా కళాశాల ప్రాంగణంలో కోలాటాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు .కళాశాల చైర్మన్ చందు రామారావు కార్యదర్శి చందు విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో ఈ సంబరా లను వైభవంగా నిర్వహించారు. తదుపరి భోగిమంట లు ,గంగిరెద్దుల విన్యాసాలు ,కోడిపందాలు రంగవల్లులతో పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించారు. తొలుత చైర్మన్ రామారావును కళాశాల ప్రధానాద్వారం దగ్గర నుంచి ఎడ్ల బండి పై తీసుకుని వచ్చారు. విద్యార్థులు ఆటపాటలు నడుమ సంక్రాంతి సంబరాలను ఎంత ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించారు .ముందు రోజు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. పండుగ విశిష్టత ఉట్టి పడే విధంగా సాంప్రదాయ దుస్తులుతో సంక్రాంతి పండుగ కు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాఘవేంద్ర విష్ణు, ఏ. రామారావు, డాక్టర్ ఏ. శ్రీకాంత్ బాబు ,హెచ్వోడీలు శ్రీనివాస్ ,రామకృష్ణ, భవాని ,రేష్మ ,చందన తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు తెదేపా, జనసేన సంఘీభావం



తాడికొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన తాడికొండ గ్రామంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అండ్ సిఐటియు వారి ఆధ్వర్యంలో నిరసన దీక్ష 31వ రోజుకు చేరుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి మా న్యాయమైన కోరికలు తీర్చే వరకు ఈ ఉద్యమం ఆగదని, అలానే జీవో నెంబర్ రెండు రద్దు చేయాలని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు జనసేన నాయకులు కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు, తాడికొండ మండలం జనసేన అధ్యక్షులు గులకవరపు నరేష్, సిఐటియు నాయకులు గాంధీ, సిపిఐ నాయకులు చింతల భాస్కరరావు, ధనేకుల హరిబాబు, రామినేని సాంబశివరావు, బుల్ల ప్రభుదాసు, షేక్ బాబు, నూతక్కి యోహాన్, శంకరు తదితరులు పాల్గొన్నారు.

# 13 మంది దివ్యాంగులకు నియామక ఉత్తర్వులు

గుంటూరు, మేజర్ న్యూస్ : నాల్గవ తరగతి కేటగిరి పోస్టుల క్రింద గుర్తించిన దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఖాళీలలో 13 మంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందించారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి నాల్గవ తరగతి కేటగిరి పోస్టులకు సంబంధించి వివిధ శాఖల్లో ఖాళీగా వున్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులలో భర్తీ చేసిన 13 మంది దివ్యాంగులకు నియామక ఉత్తర్వులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు పొందిన దివ్యాంగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ క్రింద బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నియామక ఉత్తర్వులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నియామక పత్రాల్లో సూచించిన మేరకు సంబంధిత కార్యాలయాల్లో విధులకు హాజరై చక్కగా విధి నిర్వహణ చేయాలని తెలుపుతూ , వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్ర శేఖర రావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు , హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



మంగళగిరిటౌన్, మేజర్ న్యూస్: మంగళగిరి నగరం ఆత్మకూరులో ఉన్న నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. భోగిమం టలు, రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలతో పాఠశాల ముంగిట అంతా పండగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ వస్త్రధారణతో కను మరుగ వుతున్న ఆచార వ్యవహారాలు,సంస్కృతి సంప్రదా యాలు కళ్లకు కట్టినట్టుగా విద్యార్థులు ప్రదర్శించిన కళా నైపుణ్యం వీక్షించిన ప్రతి ఒక్కరిని అబ్బుర పరిచింది. విద్యార్థులంతా పండగ వాతావరణంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠ శాల కరెస్పాండంట్ సిస్టర్ జాన్ ప్రధానోపా ధ్యాయురాలు సిస్టర్ జ్ఞాన సుం దరి సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరిం చారు. సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా పండుగలు జరుపుకొంటున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను భోగి పళ్లతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ జ్ఞాన సుందరి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం ముఖ్యమన్నారు. అనంతరం విద్యార్థుల హరిదాసు వేషధారణ, గంగిరెద్దుల విన్యాసాలు, తెలుగుతనం ఉట్టిపడేలా వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సిస్టర్ సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ అధికారులకు ఎన్నికల పై కేంద్ర ఎన్నికల సంఘం నిఘా బాధ్యత

గుంటూరు మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు బహుమతుల రూపేనా పంపిణీ చేసే వివిధ రకాల వస్తువులను నియంత్రించేందుకు సెంట్రల్ జీఎస్టి అధికారులు తమ నిఘా మరింత పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం కోరింది. విజయవాడలో బుధవారం జరిగిన సమావేశంలో ఏపీలోని విశాఖ, గుంటూరు, తిరుపతి, జీఎస్టీ కమిషనర్లకు కేంద్ర ఎన్నికల కమిషనర్ ఈ విషయాన్ని సూచించారు. ఈ నేపథ్యంలో గురువారం జీఎస్టి సెంట్రల్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి బాధ్యతలో భాగంగా గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, జిల్లా ఎస్పీ ఆరిఫ్ లను పోలీస్ కార్యాలయంలో కలిశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గుంటూరు జీఎస్టి కమిషనరేట్ పరిధి గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల వరకు విస్తరించి ఉందని ఎన్నికల నేపథ్యంలో బహుమతుల పేరిట పంచే వస్తువులే కాకుండా పన్ను చెల్లించని అక్రమ వస్తువుల సైతం ఎన్నికల గోదాముల నుండి బయటకు వచ్చే అవకాశం ఉందని వాటిని స్వాధీనం చేసుకునే క్రమంలో తమ సిబ్బందికి తోడు మరింత కొంతమంది పోలీసు సిబ్బందిని తమ శాఖకు కేటాయించాలని పోలీసు ఉన్నత అధికారులను జీఎస్టి కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. ఎన్నికలవేళ జీఎస్టీ పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పరస్పర సహకారం సమాచారం మార్పిడితో తనిఖీలు చేపట్టేందుకు ముందుకు వెళ్లాలని అధికారులు నిర్ణయించారు. రేంజ్ ఐజి, ఎస్పీ లను కలిసిన వారిలో జీఎస్టి అడిషనల్ కమిషనర్ జి రామకృష్ణ రాజు యాదవ్, జీఎస్టి నిఘా విభాగం అధికారులు గాదె శ్రీనివాస్ రెడ్డి, మూర్తి, కాకర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ఎయిమ్స్ కు నీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష



గుంటూరు, మేజర్ న్యూస్ : మంగళగిరి వద్ద వున్న ఎయిమ్స్ కు నీటి సరఫరాకు అవసరమైన పైపు లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగో పాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఎయిమ్స్ కు నీటి సరఫరాకు పైపు లైన్ పనుల పురోగతిపై కలెక్టర్ ఛాంబర్ నందు రోడ్లు మరియు భవనాలు , పబ్లిక్ హెల్త్ మరియు అటవీ శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడ్డేశ్వరం జంక్షన్ నుండి ఎయిమ్స్ ఈస్ట్ గెట్ వరకు పైప్ లైన్ వేయుటకు అటవీ శాఖ క్లియరెన్స్ కు చెల్లించాల్సిన రుసు మును జమ కట్టి పైప్ లైన్ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ, రోడ్లు మరియు భవనాలు మరియు ప్రజారోగ్య శాఖల అధికారులు సమన్వయంతో నీటి సరఫరాకు అవసరమైన పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్, గుంటూరు అటవీ శాఖ అధికారి మహబూబ్ బాష, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, ఆర్ అండ్ బి ఈ.ఈ సంపన్న రావు తదితరులు పాల్గొన్నారు.

## లయోలాలో సంక్రాంతి సంబరాలు

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు నల్లపాడు రోడ్డులోని లయోలా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా రంగవల్లులు, భోగి మంటలు, పులి వేషధారణలు, తప్పట్లు, కోలాటం, కోడి పందాలు, బుర్రకథలు, భోగి పళ్ళు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ పి.అంతోని, ప్రిన్సిపాల్ ఫాదర్ బి.సురేష్ కుమార్, ఫాదర్ మరియ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఎన్నికల విధుల్లోకి ఉపాధ్యాయులను లితీసుకునే ప్రక్రియను వాడకతిస్తున్నాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో జరగబోవు ఎన్నికలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను నియమించాలని చీఫ్ ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లుగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల జాబితా రూపకల్పనలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించడం వలన ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా తయారయిందని అధికార పార్టీ నేతల జోక్యం వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పై ఎక్కువగా ఉండటం వల్ల అనేక విమర్శలకు ఆస్కారమిచ్చిందన్నారు. ఫారం – 7 బల్క గా స్వీకరించడం తద్వారా ప్రత్యర్థుల ఓట్లను తొలగించడం సర్వసాధారణంగా మారిందని తెలిపారు. అధికార పార్టీ కార్యకర్తలే 95% పైగా వాలంటీర్లుగా నియమించబ డటం, ఎలాంటి అనుభవం లేని ఇటీవలనే నియమించిన సచివాలయ సిబ్బందిని బూత్ లెవెల్ ఆఫీసర్లుగా నియమించడం , వీరు ప్రత్యక్షంగా , పరోక్షంగా అధికార పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావటాన్ని గమనించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సుప్రీంకోర్టులో ఎన్నికల విధులలో వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించరాదని కోరుతూ పిటిషన్ వేయడం, ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో విచారణకి రావడం జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు. ఎన్నికల విధులలో వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించచరాదని భారత ఎన్నికల సంఘానికి , రాష్ట్ర ఎన్నికల అధికారికి పలు మార్లు లెటర్స్ ద్వారా విజ్ఞప్తులు చేయడం మరియు వివిధ రాజకీయ పార్టీలు ఈ సమస్యను చీఫ్ ఎలక్షన్ కమిషన్ బృందానికి తీసుకొని రావడం ద్వారా ఎన్నికల కమిషన్ స్పందించి ఈనెల 12వ తేదీ లోపు ఆంధ్రప్రదేశ్లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నాం. ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధులలో భాగస్వాములు చేయడం ద్వారా ఎన్నికలు స్వచ్ఛంగా, పారదర్శకంగా జరగడానికి అవకాశం ఉంటుందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ భావిస్తుంది. భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు స్వాగతించాలని కోరుతున్నాము. జనవరి 22న విడుదలయ్యే ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వాలని రాజకీయ ఒత్తిళ్లకు లుంగే అవకాశం ఉన్న వాలంటీర్లకు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించరాదని సిటిజన్ ఫర్ డెమోక్రసీ గతంలోనే భారత ఎన్నికల సంఘానికి మరియు రాష్ట్ర ఎన్నికల అధికారికి సూచించిందని తెలిపారు.

# గుంటూరు తూర్పు అభివృద్ధి అడ్డుకుంటున్న ఎమ్మెల్యే : మొహమ్మద్ నసీర్ విమర్శ



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 14 డివిజన్ డి ఎస్ నగర్ కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి జగన్ రెడ్డి తన చేతకానితనంతో రాష్ట్ర అభివృద్ధిని అంధకారం లోకి నెడితే గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఉన్న శాసనసభ్యుడు ముస్తఫా తన వ్యాపారాల కోసం నియోజకవర్గ అభివృద్ధిని పక్కనపెట్టి కమిషన్ల కక్కృతితో అభివృద్ధికి ఆటంకంగా మిగిలాడని ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ ఎక్కడ దొరికినా గుంటూరు తిరుపతి నియోజకవర్గం పేరు వినపడుతుందని దానికి కారణం ముస్తఫా వాళ్ళ కుటుంబమేనని ఈరోజు స్కూల్లో దగ్గర మారుమూల సందుల్లో కూడా గంజాయి దొరికే లాగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని రాష్ట్రంలో ఉన్న యువత జీవితాలు నాశనం చేస్తూ జగన్ రెడ్డి వారి పాలిట శాపంలా మారాడని యువత జీవితాలు మారాలంటే చంద్రబాబు గారు రావాలని రాష్ట్రం నుండి జగన్ రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు షేక్ వహీద్,కొంపల్లి మాలకొండయ్య, రావి రవి, వెలిది మాలకొండయ్య, ఆంజనేయ ప్రసాద్, మనేకొండా కొండయ్య,షేక్ ఖరీముల్లా శ్రీను, తాడిబోయిన బుజ్జి, సాధినేని శ్రీను, ఏలూరి నరేంద్ర షేక్ మబూబ్, రాంబాబు నాయక్, మాసుమ్, పరుసు, సాదిక్,దొడ్డి నాగరాజు, బాషా, మురళి కృష్ణ,సురే శ్రీను, బ్రాహ్మసాని శ్రీను,జానీ, రెహమునిస తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ వెంటే ముస్లింలు... తెదేపా నాయకులు

పొన్నూరు మేజర్ న్యూస్ : ముస్లింల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ. పొన్నూరు పట్టణంలో నిన్న జరిగిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు ను, బైక్ ర్యాలీను, బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యమని అభివృద్ధి చేయడం చేతకాని వైసీపీకి తెలుగుదేశం పై దుష్ప్రచారాలు చేయడమే పని అయిందనిధ్వజమెత్తారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక గుర్తింపుని హయాంలో ప్రాధాన్యత మరింత పెరిగిందని దేశ చరిత్రలో అబ్దుల్ కలాం రాష్ట్రపతిని చేయుటలో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పొన్నూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి నాటినుండి నేటి మన నాయకులుధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వరకు ముస్లింల కొరకు పాటుపడుతూనే ఉన్నారని తొలి నుంచి పార్టీ పక్షాన నిలబడే ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేసిన ఘనత మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చెందుతుందని అలాగే దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఇమామ్, మొజామ్లకు జీతాలు ఇవ్వాలనే ప్రతిపాదన తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని వారు పేర్కొన్నారు.మా నాయకుడు నరేంద్ర కుమార్ పై తెలుగుదేశం పార్టీపై ప్రెస్



మీట్ లు పెట్టి దుష్ప్రచారాలు చేస్తున్న చాలామంది వైకాపా నాయకులు మేము అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడిగా వద్దకు వచ్చి ఏ పనులు చేయించుకున్నారో వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.పొన్నూరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతకు పెద్దపీట వేసిన ఘనత ఒక్క ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కె చెందుతుందని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని వారు పేర్కొన్నారు .అభివృద్ధి పనుల గురించి సంక్షేమ పనుల గురించి మచ్చుతునకకు కొన్ని ఉదాహరణ చెప్తాము చెవులు, కళ్ళు ఉంటే విని చూసి దుష్ప్రచారాలు చేసే వైకాపా నాయకులు ఒక్కసారి ఆలోచించాలని సూచిస్తున్నామని తెలిపారు. 1. 258 మందికి దుల్హన్ పథకం క్రింద ఒక్క మన పొన్నూరు నియోజకవర్గంలోనే రూ.1,29,00,000/–లు మంజూరైనవి మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హయాంలోనే మరి వైసీపీ వారు ఎంత నిధులు మంజూరు చేయించారో చెప్పాలని వారు పేర్కొన్నారు. మొట్ట మొదటిసారిగా 40 మంది ఇమామ్, మొజామ్లకు జీతాలు,ముస్లిం యువతీ, యువకులకు విదేశీ విద్య కొరకు పొన్నూరు నియోజకవర్గంలో 6 షాదీఖానాలకు మసీదుల మరమత్తులలో భాగంగా 83 మసీదులకు రూ.13,20, 000/–లు మంజూరైనవి ,నూతన మసీ దుల నిర్మాణం కొరకు రూ.50,00,000/–లు మంజూరైనవి ,ముస్లింలకు చెందిన 26 స్మశానవాటికలకు రూ.2,60,00,000/–లు ,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 680 మందికి రూ.6,76, 80,000/., ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద 959 మంది ముస్లిం కుటుంబాలకు రూ.14,35,50,000/–లు ఇళ్ళ నిర్మాణం జరిగినది,పట్టణ గృహ నిర్మాణ పథకం క్రింద 510 మందికి రూ.1,53,00,000/–లు మంజూరైనవి, ముస్లిం విద్యార్థులకు స్కాలర్షిప్లు (ఇంటర్ నుండి పి.జి. వరకు) 7759 మందికి రూ.23,10,000/– ,పొన్నూరు నియోజకవర్గంలో 10,328 ముస్లిం మైనార్టీ వర్గాల వారికి రూ. 31,55,60,000/– కేటాయించే విధంగా కృషి చేసిన ఘనత మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దేనని వారు పేర్కొన్నారు .వైసీపీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ముస్లిం మైనార్టీల కోసం ఈ నాలుగున్నర సంవత్సరంలో మీరేం చేశారు ముస్లిం మైనార్టీలకు చెప్పాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ బాజీ సాహెబ్, పొన్నూరు పట్టణం మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీన్ పీరా, ఇస్మాయిల్, లాడెన్, కరిముల్లా బాజీ, ఖాజా, మాజీదా పాల్గొన్నారు.

# 240 కోడి కత్తులు స్వాధీనం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా కోడి కత్తులు కలిగి ఉన్న బండి బాలచంద్ర అనే వ్యక్తిని గురువారం నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీనివాస రావు తోట స్మశాన వాటిక మురుగు కాలువ ప్రాంతానికి చెందిన ఇతను కోడి కత్తులు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చినది. ఈ నేపద్యంలో పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి 240 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోడి పందాలు నిర్వహించే వారికి ఇతను రహస్యంగా కత్తులు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు నిర్వహణ తదితర అంశాలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు సిఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ సైదా పాల్గొన్నారు.

# ఈనెల16న పాటకులిపట్టాభిషేకం

గుంటూరు, మేజర్ న్యూస్ : జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో జనవరి 16 మంగళవారం సాయంత్రం 6 గంటలకు గుంటూరు లోని బృందావన్ గార్డెన్స్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పాటకు పట్టాభిషేకం ప్రజా గాయకుల ఆట – పాట కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు ప్రముఖ భాషా సాంస్కృతిక సేవకులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభిస్తారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రజా గాయకులు రంగం రాజేష్, ఎస్. జయరావు , గండ్రేటి శ్రీనివాస్ , పి. చంద్ర నాయక్, కె. లేనిన, గని, %ఖ%. హేమ సుధన్, పి .వి. రమణ, తదితరులు అభ్యుదయ గీతాలను, దేశభక్తి గీతాలను జానపదాలతో ఆట – పాట మాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కె. ఎస్ .లక్ష్మణరావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివ శంకర్, అరసం జాతీయ అధ్యక్షులు, పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ ప్రజా గాయని అక్షరాస్యత ఉద్యమంలో, సారా వ్యతిరేక ఉద్యమంలో తన గానంతో ప్రజలను ఆలోచింపచేసిన షేక్ హబీబ్ మున్నీసా బేగం ను ఘనంగా సత్కరిస్తామని లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందిస్తామని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న సాయంత్రం 6 గంటలకు గుంటూరు లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే పాటకు పట్టాభిషేకం కార్యక్రమానికి సాహితీవేత్తలు, కళా అభిమానులు, అభ్యుదయ కాముకులు కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ప్రజల స్పందన, జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం

గుంటూరు, మేజర్ న్యూస్ : ఏపీ ప్రజలకు వైఎవై స్సా ర్సీ పీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూత్తి పేందుకు చంద్రబాబు నాయుడు రా..కదలిరా ప్రచారకార్య క్రమాన్ని ప్రారం భిం చారు.దీనికి ప్రజల నుండి స్పందన, జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీం ద్ర, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,పరిశీలకులు సింహాద్రి కనకాచారి పేర్కొన్నారు. గురువారం 18వ డివిజన్లోని శ్రీనివాస్ రావు పేటలో డివిజన్ అధ్యక్షుడు ఉప్పథల సాంబ నేతృత్వంలో బాబు ష్యూరీటి – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ముగా వారు మాట్లాడుతూ.... రా కదలిరా బహి రం గ సభల ద్వా రా రాష్ట్రవ్యా ప్తంగా ప్రజలు ఎదుర్కొం టున్న సవాళ్లను, సమస్య లను ఎత్తిచూత్తి పుతున్నా రు మన అధినాయకుడు చం ద్రబాబు నాయుడు గారు.జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ రాకడలిరా బహిరం గ సభలకు లక్షల సం ఖ్య లో ప్రజలు పాల్గొని తెలుగుదేశం పార్టీని ఆశీర్వ దిస్తున్నారు. వెల్లువెత్తినత్తి జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టిం పు ఉత్సా హం తో దూసుకుని పోతుం ది. సభలకు వచ్చే జగన్నూసి తాడేపల్లి పిల్లిలో వణుకుడు మొదలైంది. ఇదే తెలుగుదేశం పార్టీ తొలివిజయం. రానున్న ఎన్ని కల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యం లో తెలుగు దేశం పార్టీ విజయ ఢం ఖా మోగిం చడం ఖాయం .జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నాం. మీ పిల్ల లకు ఉద్యోగాలు రావా లంటే బాబు రావాలన్నారు. మల్లె నరసింహారావు, అమర్నాధ్ రెడ్డి, నాగేంద్ర, సంకరావు, ప్రసాద్, కుమార్ జనసేన డివిజన్ అధ్యక్షుడు సానం రమేష్, ఆళ్ల హరి, నారదాసు ప్రసాద్,కరీం, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్నికల విధులకు టీచర్లు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ఆదేశాలతో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది వివరాలను డీఈవోలు సేకరిస్తున్నారు. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరని బుధవారం విజయవాడలో నిర్వహించిన సీఈసీ భేటీలో ప్రస్తావనకు వచ్చింది. దీంతో ఉపాధ్యాయులనూ ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని సీఈసీ సూచించారు. శుక్రవారం ఉదయం 11 గంటల్లోగా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు ఇవ్వాలని డీఈవోలను ఆదేశించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వారిని నియమించనున్నారు.

**ఏం జరిగిందంటే?**

ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించింది. వారిలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఎన్నికల విధులకు దూరంగా ఉంచేందుకు ఏపీ ఉచిత, నిర్బంధ విద్య (విద్యా హక్కు చట్టం) నియమాలు-2010కి సవరణ చేసింది. వారికి బోధనేతర పనులను అప్పగించవద్దని, విద్యకు సంబంధించిన కార్యకలాపాలకే పరిమితం చేయాలని పేర్కొంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టం-2009లోని సెక్షన్ 27 ప్రకారం జనాభా గణన, విపత్తు సహాయ విధులు, స్థానిక సంస్థలు, రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు మినహా విద్యేతర పనులకు వారిని వినియోగించకూడదు. అయితే సెక్షన్-27లోని నిబంధనలకు అనుగుణంగా బోధనేతర పనులు అప్పగించకూడదనే అంశాన్ని బలోపేతం చేసేందుకు సవరణలు తీసుకొచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. టీచర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టి.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని వినియోగించేందుకు ఈ సవరణ తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి.

# వైఎస్ వల్లే కాలేదు.. జగన్‌తో ఏమవుతుంది?

## మాజీ మంత్రి ఆలపాటి రాజా




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కేసుల విచారణకు సహకరించి సీఎం జగన్ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని మాజీ మంత్రి ఆలపాటి రాజా డిమాండ్ చేశారు. చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని తెదేపా అధినేత చంద్రబాబుపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఏదో అవినీతి జరిగిందని వేసిన కేసును చూసి న్యాయ నిపుణులే ఆశ్చర్యపోతున్నారన్నారు. "వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకోలేదా?చంద్రబాబు తప్పు చేశారని నిరూపించడం వైఎస్ వల్లే కాలేదు. ఈ సీఎం వల్ల ఏమవుతుంది? తనపై పెద్ద ఎత్తున కేసులున్నా.. కోర్టుకు వెళ్లకుండా జగన్ కాలయాపన చేస్తున్నారు. కోర్టుకెళ్లేందుకు సమయమే లేదంట. అక్రమ కేసులు వేస్తే దొర దొంగ అవడు.. దొంగ దొర కాలేడు" అని విమర్శించారు.

# విశ్వసనీయతకు మారుపేరు వైకాపా ప్రభుత్వం : మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విశ్వసనీయతకు మారుపేరు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరులోని 29వ డివిజన్ నల్లకుంట ఆర్చీ సెంటర్ నుంచి గురువారం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యటన ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. పార్టీ జెండాలు వీధి వీధినా రెపరెపలాడాయి. డివిజన్‌లోని పలు వీధుల గుండా మంత్రి పర్యటన కొనసాగింది. ప్రజలందరి వద్దకు వెళ్లి మంత్రి పలుకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వం తమకు ఎంతో మంచి చేసిందని గొప్ప ప్రభుత్వానికి తాము మద్దతుగా ఉంటామని అడుగడుగునా జనం హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై వారికి ఉన్న అభిమానాన్ని, విశ్వసనీయతను ప్రజలు చాటారు. బాణసంచా పేలుళ్లు, డీజే మోతలతో పర్యటన హోరెత్తింది. తీన్‌మార్ సందడిచేసింది. మూడు రంగుల పేపర్ల వర్షంతో వీధులన్నీ కళకళలాడాయి. సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఇచ్చిన హామీని ఇచ్చినట్లుగా తూచా తప్పకుండా పాటించే నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఇప్పటికే మేనిఫెస్టోను ఏకంగా 99 శాతం అమలు చేసి జగనన్న చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. పింఛన్ ను ఏకంగా రూ.3వేలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా దాదాపు 5 లక్షల కోట్ల సంక్షేమాన్ని అందించిన గొప్ప ప్రభుత్వం తమదని చెప్పారు. పేదలకు తోడుగా... విద్య, వైద్య వ్యవసాయ రంగాలు బాగుంటేనే మారుమూల పల్లెల్లో పేద కుటుంబాలకు మంచి జరుగుతుందని నమ్మి జగనన్న ఈ మూడు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం మీద స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి జగనన్న ప్రభుత్వం రాక ముందు వరకు కేవలం 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే.. ఈ నాలుగున్నరేళ్లలోమరో 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కొత్తగా జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. గుంటూరు నగరాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని తెలిపారు. జగనన్న పాలనలో శరవేగంగా నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. పార్టీ నాయకులంతా ఐకమత్యంతో పనిచేసి పార్టీ జెండాను ఎగురేయాలని తెలిపారు. సంక్షేమ పథకాల్లో సరికొత్త రికార్డు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, పింఛన్లు.. ఇలా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేసేలా రాష్ట్రంలో గొప్ప సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో తొలి రోజు నుంచి ప్రజాప్రతినిధులంతా ప్రజల్లోనే తిరుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రోషన్‌తోపాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వార్డ్ ఇంచార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల స్పందన, జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం

గుంటూరు, మేజర్ న్యూస్ : ఏపీ ప్రజలకు వైఎవైస్సా ర్సీ పీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూత్తి పేందుకు చంద్రబాబు నాయుడు రా..కదలిరా%ొా% ప్రచారకార్య క్రమాన్ని ప్రారం భిం చారు.దీనికి ప్రజల నుండి స్పందన, జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,పరిశీలకులు సింహాద్రి కనకాచారి పేర్కొన్నారు. గురువారం 18వ డివిజన్‌లోని శ్రీనివాస్ రావు పేటలో డివిజన్ అధ్యక్షుడు ఉప్పుథల సాంబ నేతృత్వంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.... రా కదలిరా బహిరం గ సభల ద్వా రా రాష్ట్రవ్యా ప్తంగా ప్రజలు ఎదుర్కొం టున్న సవాళ్లను, సమస్యలను ఎత్తిచూత్తి పుతున్నా రు మన అధినాయకుడు చం ద్రబాబు నాయుడు గారు.జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్న ల వర్షం కురిపిస్తూ రాకడలిరా బహిరం గ సభలకు లక్షల సం ఖ్య లో



ప్రజలు పాల్గొని తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నారు.వెల్లువెత్తినత్తి జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టిం పు ఉత్సా హం తో దూసుకుని పోతుంది. సభలకు వచ్చే జగన్భూసి తాడేపల్లి పిల్లిలో వణుకుడు మొదలైం ది. ఇదే తెలుగుదేశం పార్టీ తొలివిజయం .రానున్న ఎన్ని కల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యం లో తెలుగు దేశం పార్టీ విజయ ఢం ఖా మోగిం చడం ఖాయం .జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నాం .రాబోయేది తెలుగుదేశం – జనసేనా ప్రభుత్వ మే. జిల్లా ప్రజల స్పం దన, జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం .ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యో గులుగా మారారు.తెలుగు దేశం ప్రభుత్వ మే.ఏటా జనవరిలో జాబ్ క్యా లెండర్ అన్నారే కానీ ఇవ్వ లేదు.మెగా డీఎస్సీ అన్నా రు.. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వ లేదు. మన పిల్లలు రోడ్ల మీద ధర్నా లు చేయాల్సి న పరిస్థితి ఏర్ప డిం ది. ఈ ప్రభుత్వ వేధిం పులతో ఎన్నో కం పెనీలు పారిపోయాయి.యువత భవిష్యత్తుకు తెదేపాది గ్యా రంటీ యువత టీడీపీ-జనసేన జెం డా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలి. మీ పిల్లలకు ఉద్యో గాలు రావాలంటే బాబు రావాల న్నారు. మల్లె నరసింహారావు, అమర్నాథ్ రెడ్డి, నాగేంద్ర ,సంకరావు , ప్రసాద్, కుమార్ జనసేన డివిజన్ అధ్యక్షుడు సానం రమేష్, ఆళ్ల హరి, నారదాసు ప్రసాద్,కరీం, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లోకి ఉపాధ్యాయులను లితీసుకునే ప్రక్రియను స్వాగతిస్తున్నాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో జరగబోవు ఎన్నికలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను నియమించాలని చీఫ్ ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లుగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల జాబితా రూపకల్పనలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించడం వలన ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా తయారయిందని అధికార పార్టీ నేతల జోక్యం వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పై ఎక్కువగా ఉండటం వల్ల అనేక విమర్శలకు ఆస్కారమిచ్చిందన్నారు. ఫారం - 7 బల్క్ గా స్వీకరించడం తద్వారా ప్రత్యర్థుల ఓట్లను తొలగించడం సర్వసాధారణంగా మారిందని తెలిపారు. అధికార పార్టీ కార్యకర్తలే 95% పైగా వాలంటీర్లుగా నియమించ బ డటం, ఎలాంటి అనుభవం లేని ఇటీవలనే నియమించిన సచివాలయ సిబ్బందిని బూత్ లెవెల్ ఆఫీసర్లుగా నియమించడం , వీరు ప్రత్యక్షంగా , పరోక్షంగా అధికార పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావటాన్ని గమనించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సుప్రీంకోర్టులో ఎన్నికల విధులలో వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించరాదని కోరుతూ పిటిషన్ వేయడం, ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో విచారణకి రావడం జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు . ఎన్నికల విధులలో వాలంటీర్లను , సచివాలయ సిబ్బందిని వినియోగించరాదని భారత ఎన్నికల సంఘానికి , రాష్ట్ర ఎన్నికల అధికారికి పలు మార్లు లెటర్స్ ద్వారా విజ్ఞప్తులు చేయడం మరియు వివిధ రాజకీయ పార్టీలు ఈ సమస్యను చీఫ్ ఎలక్షన్ కమిషన్ బృందానికి తీసుకొని రావడం ద్వారా ఎన్నికల కమిషన్ స్పందించి ఈనెల 12వ తేదీ లోపు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నాం . ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధులలో భాగస్వాములు చేయడం ద్వారా ఎన్నికలు స్వచ్ఛంగా , పారదర్శకంగా జరగడానికి అవకాశం ఉంటుందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ భావిస్తుంది . భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు , ప్రజాస్వామ్యవాదులు స్వాగతించాలని కోరుతున్నాము . జనవరి 22న విడుదలయ్యే ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వాలని రాజకీయ ఒత్తిళ్లకు లుంగే అవకాశం ఉన్న వాలంటీర్లకు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించరాదని సిటిజన్ ఫర్ డెమోక్రసీ గతంలోనే భారత ఎన్నికల సంఘానికి మరియు రాష్ట్ర ఎన్నికల అధికారికి సూచించిందని తెలిపారు.

# ఉమ్మడి పోరులో పోటీలో పెరుగుతున్న అభ్యర్థులు

**అవనిగడ్డ సీటు ఏ పార్టీకి దక్కేనో..... ?**

**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు చూపంత అవనిగడ్డ పైనే ?**



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన, తెలుగుదేశం పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా అవని గడ్డ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. తెలుగుదేశం, జనసేన పార్టీలు గత సంవత్సరం అక్టోబర్ నెలలో రాజమండ్రి జైలును కేంద్రంగా చేసుకుని జన సేన, టిడిపి కలిసి పోటీ చేస్తామని పవన్ కళ్యాణ్ ప్రక టించిన నాటి నుండి అభ్యర్థుల సంఖ్య చాంతాడులా పెరుగుతూ ఆశావాహులు రోజురోజుకు పెరుగుతు న్నారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా రాయపూడి వేణుగోపాలరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పార్టీని గ్రామ గ్రామీణ అభివృద్ధి చేసుకుంటూ వచ్చారు. గత 4 సంవత్సరాలుగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, గత 2 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత ప్రతిష్ఠం చేయగా, జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పార్టీ కోసం అహర్నిసలు శ్రమిస్తూ, నియోజకవర్గ శాసనసభ్యునిగా అవకాశం కల్పించాలని కోరుతూ ఉండగా 10 నెలల క్రితమే ఏ అవకాశం ఉన్న నేను పోటీలో ఉంటానంటూ గుడివాక కూడా ప్రకటించడం ఇదే స్థాయిలో ఎవరికి వారు చాపక్రింద నీరు ముమ్మర ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

గత సంవత్సరం నవంబర్ నెలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు బిసి నాయకులు చిలకలపూడి పాపా రావు అవనిగడ్డ అసెంబ్లీ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ నాటి నుండి గ్రామస్థాయిలో అట్టడుగు వర్గాల వారిని కలుపుకుంటూ ముందుకు వెళ్తుండగా వేకనూరు గ్రామానికి చెందిన అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకట కృష్ణ ( క్రిస్టియన్) పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జనసేన తీర్థం తీసుకుని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డ టిక్కెట్ నాదే అంటూ ముందుకు వెళ్తున్నారు. ఇదే కోవలో మరికొంత మంది ఆశావాహులు జనసేన వైపే మొగ్గుచూపుతు న్నారు. అవనిగడ్డ 1 వ వార్డుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ విక్కుర్తి శ్రీనివాస్ అర్థబలం, అంగబలం ఎక్కువగా ఉండటంతో రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులతో జనసేన వైపు మొగ్గుచూపుతూ పావులు కదుపుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న నాయకులు మరికొంత మంది క్రికెటర్ అంబటి రాయుడు, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వంటి మరి కొంత మంది నేతలు అవనిగడ్డ సీటుపై కన్ను వేసి వారి ప్రయత్నాలు వారు ముమ్మరంగా చేస్తున్నారు. నేటి వరకు తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తులో భాగంగా ఎవరికి ఎన్ని సీట్లు కేటాయించేది పూర్తిస్థాయిలో నిర్దారణ కాలేదు. అదే స్థాయిలో అవనిగడ్డ అసెంబ్లీ టిక్కెట్ జనసేనాదా ? టిడిపిదా కూడా తెలియని పరిస్థితిలో అవనిగడ్డ నియోజకవర్గంలో 70 వేల మంది పైగా కాపు ఓటర్లు ఉండటంతో అవనిగడ్డ నియోజకవర్గానికి కాపు అభ్యర్థులే పోటీ చేయడంతో మరింత మంది ఆశావాహులు పెరుగుతున్నారు. మరో వారం రోజులలో పొత్తులపై స్పష్టం వచ్చే అవకాశం ఉందని, వెంటనే అభ్యర్థులు కూడా ప్రకటించే అవకాశం ఉ ండటంతో అవనిగడ్డ సీటుపై పలువురు నేతలు కన్నేసి వారి వారి స్థాయిలో సీట్లు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా అవనిగడ్డ శాసన సభ్యత్వం టిడిపికే కేటాయిస్తారని టిడిపి అభ్యర్థిగా నేనే పోటీలో ఉంటానంటూ ఇప్పటికే నియోజకవర్గాన్ని పలుమార్లు చుట్టుముట్టి, గత సంవత్సర కాలంగా రైతాంగ సమస్యలపై అలుపులేని పోరాటం కొనసాగిస్తున్నారు. చివరి క్షణాల్లో అవనిగడ్డ హల్వా ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాలి మరి.

---

# ఆరవ వార్డులో జగనన్న వాక్ వే నేడు ప్రారంభోత్సవం









**నవ నందిగామకు ఆనవాళ్లు...**

**మొండితోక బ్రదర్స్ స్ఫూర్తితో**

**మరో క్రొత్త రోడ్డు ఏర్పాటు**

**డ్రైన్ కం రోడ్డుతో ప్రజలకు ఎంతో**

**సులువైన రోడ్డు మార్గం**

**కాంట్రాక్టర్ దుబాయ్ కరీం, కౌన్సిలర్ కట్టప్ప ల**

**చొరవతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న రోడ్డు..**

**దుబాయ్ కరీం సొంత నిధులతో**

**ఓపెన్ జిమ్ ఏర్పాటు**

**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్ :** దీర్ఘకాలంగా ఉన్న శిథిలావస్థలో ఉన్న మురుగు కాలువలను సుందరీ కరణ చేసి దానిపై రోడ్డు నిర్మాణం వేయటం అది ప్రజలకు వాకింగ్ ట్రాక్ లాగా ఉపయోగపడటం పైగా ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. నందిగామ మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డులో కోర్టు రోడ్డు నుండి గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు వరకు మురుగు కాలువ ఉండేది ఎంతో శిథిలావస్థకు చేరింది దీంతో కౌన్సిలర్ కట్టప్ప, ముస్లిం చైతన్య అధ్యక్షులు దుబాయ్ కరీం వారి వార్డు ప్రజలతో కలిసి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్రావుకు సమస్యను వివరించగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారు దీంతో మురుగు కాలువగా ఉన్న కాలువ చివరకు వాకింగ్ ట్రాక్ గా మారిపోయింది అత్యంత సుందరీకరణతో రాత్రిపూట విద్యుత్ దీపాలంకరణతో ప్రజలకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా కాంట్రాక్టర్ నిర్మించారు. వాస్తవంగా కాంట్రాక్టర్ అంటే లాభాల కోసం పనిచేస్తుంటారు కానీ సొంత గ్రామానికి ఏదో ఒకటి చేయాలని తలంపుతో ఎంతో నష్టం వచ్చినను భరించి డ్రయిన్ నిర్మించి దాని మీద స్లాబ్ చేసి రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. ఎప్పుడో ఒకప్పుడు ఇండియాకు వాస్కోడిగామానే గొప్ప వ్యక్తి సముద్ర మార్గాన్ని కనిపెట్టారని పుస్తకాల్లో చూసాం కానీ ఇప్పుడు కౌన్సిలర్ కట్టప్ప దుబాయ్ కరీం ఇరువురు కలిసి డ్రయిన్ మీద కూడా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయవ చ్చు అనే విషయాన్ని కనుగొని ఏకంగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. మంచి సుందరీ కారణంగా తయారు చేసి హాస్పటల్ రోడ్డులో ఇటు కోర్టు రోడ్డుకు రెండు ఎంట్రన్స్‌ల దగ్గర కమాన్లను ఏర్పాటు చేసి చివరలో ఓపెన్ జిమ్ కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేశా రు. మంచి అరుగులు తయారుచేసి సాయంత్రం పూట ప్రజలు అక్కడ సేద తీరటానికి సరదాగా మాట్లాడుకోవ డానికి ఆరోగ్యం కొరకు జిమ్ చేసుకోవటానికి అనేక వసతులు ఏర్పాటు చేశారు.నందిగామ చరిత్రలోనే ఇది ఒక కొత్త అధ్యాయంగా చెప్పుకోవచ్చు మొండితోక బ్రద ర్స్ సహకారాలతో నష్టం వచ్చిన ఒక ఆశయం కొరకు ఈ మహత్తర కార్యక్రమం చేయగలిగామని కౌన్సిలర్ కట్టప్ప కాంట్రాక్టర్ దుబాయ్ కరీం తెలియజేస్తున్నారు తమ వార్డు సమస్యను తెలియజేయగానే వెంటనే స్పందించి చొరవ తీసుకున్నటువంటి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కి అలాగే మున్సిపాలిటీ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి కి కమిషనర్ జయరాం కి ఇంజనీర్ ఫణి కి అలాగే మున్సిపల్ బోర్డు మెంబర్ లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రారంభోత్సవ ఏర్పాట్లలను పరిశీలించిన**

**ఎమ్మెల్సీ అరుణ్ కుమార్**

22 లక్షల వ్యయంతో ఆధునికరించిన జగ్జీవన్ రామ్ భవన్ ను,రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్..దా"జగనన్న వాక్ వే ను శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు జోగి రమేష్, ప్రభుత్వ విప్ -జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీ రుహుల్లా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ తదితరులు హాజర వుతున్నారు.అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో.. రెండేళ్లు కరోనా రూపంలో వృధాగా పోయిన మిగిలిన రెండున్నరేళ్ల కాలంలోనే నందిగామ పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేసాం.. రూ.16 కోట్లతో మేజర్ డ్రైనేజీల నిర్మాణాలు, సిఎస్ఆర్ నిధుల సహకారంతో రామన్నపేట -చందర్లపాడు రోడ్ల విస్తరణ, గాంధీ సెంట ర్ అభివృద్ధి, రూ.1 కోటి అంచనా వ్యయంతో సీఎం రోడ్డు విస్తరణ, నగర పంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడ్, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, 2 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కేంద్రీయ విద్యాలయం - వంద పడకల ఆసుపత్రి మం జూరు, శివాలయం అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టాం అన్నారు.పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి ఫంక్షన్ హాల్ గా బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌ను తీర్చిదిద్దాం.. కార్పొరేట్ ఫంక్షన్ హాల్స్ కు ధీటు గా భవనను అభివృద్ధి చేసాం.. సాధారణ రుసుముతో అన్ని వర్గాల, అన్ని మతాల ప్రజల శుభకార్యాలు, వేదు కలు, ఇతర కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించు కునేందుకు వీలుగా తీర్చిదిద్దాం అన్నారు.ఈ కార్యక్రమా ల్లో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, దళిత చైతన్య వేదిక అధ్యక్షులు సజ్జన్ రావు, కౌన్సిలర్ యాకూబ్ అలీ, నాయ కులు పారుపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సంక్షేమ వైస్ చైర్మన్‌గా వీర్రాజు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ దళిత బంధు సంక్షేమ అభివృద్ధి బోర్డు వైస్ చైర్మన్ గా తెలుగు ప్రముఖుడు ఇ వీర్రాజుని నియమించడం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వీర్రాజు ప్రథమ తెలుగు మహా సభల్లో మా తండ్రి గారైన మండలి వెంకట కృష్ణారావులతో కలిసి పని చేశారని, విజయవాడలో నిర్వహించిన తెలుగు మహా సభలకు హాజరయ్యారని, పశ్చిమ బెంగాల్ తెలుగు సభలకు పెద్ద దిక్కుగా ఉన్న వీర్రాజును గుర్తించి పశ్చిమ బెంగాల్ దళిత బంధు సంక్షేమ అభివృద్ధి బోర్డు వైస్ చైర్మన్‌గా నియమించిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## జోరుగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు జోరుగా జరుగుతున్న తరుణంలో వాలీబాల్ పోటీలను గురువారం ఎం.పి.పి తుంగల సుమతీదేవి ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోటీలలో వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా ఉరకలు వేస్తూ జరుగుతున్నాయి.

## నేడే గీతామందిరంలో కూడారై మహోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా 27 వ రోజు శుక్రవారం కూడారై పాశురా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు 108 గంగాలంలతో నేతి ప్రసాదాలు భక్తులచే ప్రత్యేకంగా నివేదన చేయబడుతుందన్నారు. స్వామి వారి కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు.

## ఆలయంలో వెండి, బంగారం ఆభరణాలు తనిఖీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి, రాజశేఖర స్వామి, లంకమ్మ అమ్మవారి ఆలయాలకు చెందిన వెండి, బంగారు ఆభరణాలు గురువారం ఆలయాలకు సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్ ఎ.వి దుర్గా భవాని తనిఖీ చేశారు. అన్ని రకా ఆభరణాలను స్వయంగా పరిశీలించి తూకం వేసి సరి చూసుకున్నారు. సహాయంగా అప్రైజర్ శ్రీనివాసరావు వ్యవహరించగా, ఆభరణాల భద్రత విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు దుర్గా భవాని ఆలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో దేవాలయాల నిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, అర్చక స్వాములు దివి వెంకట రామాచార్యులు, వేణుగోపాలచార్యులు, అప్పలాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన మొదలు పెట్టినప్పటి నుండి బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు గురువారం తన పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీ నేతలకు గానీ, ప్రజలకు గాని గౌరవం లేకుండా పోయిందని సజ్జల రామకృష్ణ రెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, సాయిరెడ్డిల పెత్తందారులు ముందు వైసీపీకి చెందిన బీసీ నాయకులు బానిసలుగా వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బీసీలకు రక్షణకు,మనుగడకు అవకాశం లేకుండా అణగదొక్కే విధంగా వున్నదన్నారు. ముఖ్యమంత్రి జగన్ నా ఎస్సీ, నా బిసి, నా మైనారిటీ అంటూ అన్ని బలహీన వర్గాలను వాడుకుని వదిలేస్తున్నారని చెబుతూ, చేనేత వర్గానికి చెందిన కర్నూలు ఎంపీ డాక్టర్ సంజయ్ ని బలిపశువు చేశారని, ముఖ్యమంత్రి జగన్ బీసీ వర్గాలకు చెందిన ఎంపీలకు ఎమ్మెల్యేలకు మంత్రులకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికలలో అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు వైసిపి పార్టీని వీడనున్నారని వైసిపి రాక్షస పాలనకు ప్రజా కంటక పాలనకు అంతమొందించడం తథ్యం అని చెప్పారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల కూటమి ప్రజల్లోకి వెళుతుందని, ప్రజల ఆదరణతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, అన్ని సామాజిక వర్గాల సంక్షేమంతో పాటు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం ఖాయమని తెలిపారు.

# చంద్రబాబు అవకాశం ఇవ్వబట్టే నాని రెండుసార్లు ఎంపీ అయ్యారు





**నందిగామ, జనవరి 11, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్‌లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బుధవారం నాడు వారి కార్యాలయంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సౌమ్య ప్రకటన ద్వారా తెలుపుతూ మీ వ్యక్తిగత స్వార్థంతో గత నాలుగు సంవత్సరాలుగా నందిగామ నియోజకవర్గంలో మీ ప్రవర్తనతో నియోజకవర్గ కార్యకర్తలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో చంద్రబాబు మీద రాళ్ళు వేయించిన మొండితోక బ్రదర్స్ ను పదే పదే పొగడడం ద్వారా తెదేపా కార్యకర్తలను మానసికంగా ఇబ్బంది పెట్టారు.కొండలను,గుట్టలను దోచేసిన నేతలు మీ దృష్టిలో నిజాయితీపరులైతే క్రమశిక్షణ కలిగిన పార్టీలో పనిచేసే తెలుగుదేశం పార్టీ కార్యకర్త మీ దృష్టిలో ఏంటో మీరే చెప్పాలి.తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎక్కడ కూడా అధిష్టానం నిర్ణయాన్ని అధినేత నిర్ణయాన్ని దాటకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగామే తప్ప ఎక్కడా అసహనాన్ని ప్రదర్శించలేదు. ఈ రోజుతో అవినీతిపరులైన అధికార పార్టీ నేతలతో మీకున్న అనుబంధం గుట్టు రట్టయింది.పార్టీ మారిన వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు మిమ్మల్ని మీ వ్యక్తిత్వాన్ని మరింత దిగ జార్చాయన్నారు.

టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఎంపిగా చేశారు అంటే అది చంద్రబాబు పెట్టిన భిక్ష తెదేపా కార్యకర్తల కష్టం మాత్రమే,. ఇవాళ చంద్రబాబు అవకాశం ఇవ్వబట్టి రెండు సార్లు గెలిచారు కేవలం చంద్రబాబు బ్రాండ్ వలనే విజయవాడ అభివృద్ధికి నిధులు వచ్చాయి. ఈరోజు మనం ఎమ్మెల్యే లు అయినా ఎంపీలు అయినా తెదేపా పార్టీ ఇచ్చిన అవకాశం కార్యకర్తల కష్టం పార్టీ అనేది పెద్ద వ్యవస్థ. వ్యవస్థ ముఖ్యం కానీ ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదన్నారు.లోకేష్ బాబు మీద చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాము. తన తాత, తండ్రి ఇద్దరు ముఖ్యమంత్రులు అయినా తాను మంత్రి అయినా ఎక్కడ పదవిని అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి జగన్ రెడ్డి లాగా జైలుకి వెళ్ళలేదు.తాను నిర్వహించిన పంచాయతీ ఐటీ శాఖ మంత్రి పదవులకు న్యాయం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నుండి అనేక అవార్డులు అందుకుని ఈరోజు యువతకు ఆదర్శంగా నిలిచారు.రాజధాని కి కూతవేటు దూరంలో ఉండటం వలనే.2014 నుండి 2019 వరకు విజయవాడలో అభివృద్ధి పరుగులు పెట్టింది.పార్టీలో ఉన్నంత వరకే ఎవరికయినా విలువ ఉంటుంది ఒకసారి కాదని బయటకు వెళ్లిన వారికి విలువ ఇవ్వాల్సిన అవసరం లేదు.కాబట్టి రాబోయే రోజుల్లో చంద్రబాబు మీద లోకేష్ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు.రాబోయే రోజుల్లో విజయవాడ ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా ఈసారి గెలిచేది తెదేపా అభ్యర్థి మాత్రమే అధికారంలోకి వచ్చేది కూడా తెదేపా అని గుర్తు పెట్టుకోండి అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వీరంకి వీరస్వామి, ఏచూరి రాము, ఎంగ్రడపల్లి శ్రీనివాసరావు, మన్నె కళావతి, కాసర్ల లక్ష్మీనారాయణ, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాస చారి, బిక్షాలు పాల్గొన్నారు.

# ఆర్‌బీకే, ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించిన ఎఫ్‌సీఐ బృందం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 11, మేజర్ న్యూస్ :** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) జనరల్ మేనేజర్ విజయ్ కుమార్, ఏజీఎం రాఘవేంద్ర సింగ్ తదితరులు గురువారం విజయవాడ, గొల్లపూడి రైతు భరోసా కేంద్రాన్ని, ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతుల నుంచి జరుగుతున్న ధాన్యం సేకరణ, ఆన్‌లైన్‌లో భూమి, పంట వివరాల నమోదు, గోనె సంచుల లభ్యత, రైతులకు నగదు చెల్లింపులు, ధాన్యం రవాణా ఛార్జీలు, హమాలీ ఖర్చుల చెల్లింపు తదితర వివరాలను ఆర్‌బీకే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులతోనూ మాట్లాడారు. ఆర్‌బీకే సందర్శన తర్వాత గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి గోదాములో ఉన్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకు సరుకుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ దుష్యంత్, ఏజీఎం (క్యూసీ) శ్రేయవీర్‌మణి, మేనేజర్ (క్యూసీ) ఇ.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు "జగనన్న తోడు"

**8వ విడతలో 16,967 మంది లబ్ధిదారులకు రూ. 17.95 కోట్ల రుణాలు**

**రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించిన 18,397 మందికి**

**రూ. 51.29 లక్షల వడ్డీ జమ**

**ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 11, మేజర్ న్యూస్ :** చిరువ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని అమలుచేస్తోందని.. జిల్లాలో ఎనిమిదవ విడతలో 16,967 మంది లబ్ధిదారులకు రూ. 17.95 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందని.. అదే విధంగా సకాలంలో రుణాలు చెల్లించిన 18,397 మందికి రూ. 51.29 లక్షల వడ్డీ రీయింబర్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి లబ్ధిదారుల ఖాతాలకు బటన్ నొక్కి రూ. 10 వేలు, అంతకుపైగా రుణాలతో పాటు వడ్డీ రీయింబర్స్ మొత్తాన్ని జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన అనంతరం జిల్లాకు చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయ మెగా చెక్‌ను శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, వివిధ కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 వేలు చొప్పున బ్యాంకు ద్వారా అందుతున్న వడ్డీ లేని రుణాలతో చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. చిరువ్యాపారులు తమ పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు బయటి నుంచి అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ పథకం ద్వారా తప్పిందని శాసనసభ్యులు శ్రీనివాసరావు తెలిపారు. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తున్న చిరు వ్యాపారులకు అండగా నిలిబడేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని అమలుచేస్తోందని తెలిపారు. చిరు వ్యాపారులు, హస్తకళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి రూ. 10 వేల చొప్పున సున్నా వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి రూ. 10 వేలకు అదనంగా ఏడాదికి మరో రూ. వెయ్యి చొప్పున జోడిస్తూ రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. 8వ విడత లబ్ధిని కలుపుకుంటే జిల్లాలో ఇప్పటి వరకు 1,46,724 మంది లబ్ధిదారులకు రూ. 149.39 కోట్ల రుణాలు అందినట్లు తెలిపారు. అదే విధంగా 70,428 మందికి రూ. 1.68 కోట్ల మేర వడ్డీ రీయింబర్స్ జరిగినట్లు వెల్లడించారు. చిరువ్యాపారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను వృద్ధి బాటలో నడిపిస్తూ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి, భట్రాజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కూరపాటి గీతాంజలి దేవి, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, జైన్ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్ కొఠారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.